RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బన్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి150 పేజీలు 04 శనివారం15నవంబర్2025

# జంగల్ రాజ్, కట్టా సర్కార్ ఖతం..





**మన సాక్షి గొంతుక డెస్క్** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. బీహార్ లో సుపరిపాలన, అభివృద్ధి విజయం సాధించాయని ఆయన అన్నారు.బిహార్ లో జంగిల్ రాజ్ ఇక ఎప్పటికీ రాదని ప్రధాని మోదీ చెప్పారు. కొందరు ఫార్ములాతో విజయం సాధించాలని అనుకున్నారు.. కానీ, మా ఫార్ములా మహిళలు, యూత్ అని వెల్లడించారు."వికసిత్ బిహార్ కోసం బిహార్ ప్రజలు ఓటేశారు. మేము ప్రజలకు సేవకులం, వారి మనసులు గెలుచుకున్నాం. బిహార్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. నితీష్ కుమార్ రాష్ట్రానికి మంచి నాయకత్వం అందించారు. ఈ విజయంతో ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం పెరిగింది. ఈసీకి, ఓటర్లకు ధన్యవాదాలు. ఇక దేశవ్యాప్తంగా సార్ ఉంటుంది. బిహార్ లో నితీశ్ నేతృత్వంలో ఎన్డీయే కూటమి అతి గొప్ప విజయం సాధించింది" అని ప్రధాని మోదీ అన్నారు.



## బీఆర్ఎస్ కు గతమే భవిష్యత్తు లేదు....

**మన సాక్షి గొంతుక డెస్క్** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు సాధిస్తుందని తాము చెబుతున్నామని... జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజల దానికి బలం చేకూర్చారని అన్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా ప్రజలకు బీరఎస్ పార్టీకి సెలవు ప్రకటించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరవలేదని... ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సిట్టింగ్ సీటు కోల్పోయిందని... అంటే రాష్ట్రంలో ఆ పార్టీకి చోటులేదనేది మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ గతమే గానీ... భవిష్యత్తు లేదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు.



## అహంకారం, అసూయ తగ్గించుకోండి

**మన సాక్షి గొంతుక డెస్క్** కేటీఆర్, హరీష్ రావులు ఇకనైనా అసూయ, కడుపుమంట, అహంకారం తగ్గించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. అయినా బుద్ధి రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. అప్పటికీ వ్యవహార శైలిలో మార్పు రాలేదు. ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో మళ్లీ బుద్ధి చెప్పారు. కేటీఆర్, హరీష్ రావు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని చెప్పారు. లేకపోతే రాష్ట్రంలో బీఆర్ఎస్ కనిపించకుండా పోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

## అది ఓ గెలుపేనా?

**మన సాక్షి గొంతుక డెస్క్** బీఆర్ఎస్ అభ్యర్థి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సునీత.. ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్‌లు చేయించి, రౌడీయిజంతో గెలిచిందని ఆరోపించారు. పోలింగ్ సెంటర్‌లోనూ తమపై ర్యాగింగ్ జరిగిందన్నారు. రాష్ట్రంలోని పార్టీలన్నీ కలిసి కాంగ్రెస్ కు మద్ధతివ్వడంతో కాంగ్రెస్ అభ్యర్థికి అంత మెజారిటీ వచ్చిందన్నారు. వారిది అడ్డదారిలో గెలిచిన గెలుపన్నారు.ఎలక్షన్ల సందర్భంగా తాను నవ్వినా, ఏడ్చినా తప్పే అన్నట్లు ప్రచారం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు







## పీఎం కిసాన్ నిధుల విడుదల

**మన సాక్షి గొంతుక డెస్క్** పీఎం కిసాన్ నిధుల విడుదలకు తేదీ ఖరారు చేసింది.2025, నవంబర్ 19న ప్రధాని నరేంద్ర మోదీ 21 విడత కింద.. ఈ డబ్బుల్ని విడుదల చేయనున్నారు. లబ్ధిదారులైన ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేల చొప్పున పడనున్నాయి. మొత్తం 9 కోట్ల మందికిపైగా లబ్ధిదారులు ఉన్నట్లు ప్రకటించింది.

## తెలంగాణలో మళ్లీ ఎన్నికలు?

**మన సాక్షి గొంతుక డెస్క్** తెలంగాణలో మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. లోకల్ బాడీ ఎన్నికలపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 24వ తేదీ లోపు లోకల్ బాడీ ఎన్నికలపై తేల్చాలని సూచించింది.మేం రిజర్వేషన్ల మీదే అభ్యంతరం చెప్పాం కానీ ఎన్నికల నిర్వహణపై కాదని హైకోర్టు పేర్కొంది. బీసీ రిజర్వేషన్లపై వివాదం లేనిచోట ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్ఈసీ పేర్కొనడంతో.. ఎస్ఈసీ తీరుపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విభజించి ఎన్నికలు నిర్వహించడం సరికాదని హైకోర్టు సూచించింది. 24వ తేదీలోపు ఎన్నికల తేదీలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది



# జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 14 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయకేతనం ఎగరవేశారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై 24,729 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. గతంలో నవీన్ యాదవ్ ఇక్కడి నుండి రెండుసార్లు పోటీ చేసి ఓడిన విషయం తెలిసిందే ఈ ఉప ఎన్నికల్లో ఇంతా మెజార్టీతో గెల్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చినట్టు అయింది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఏర్పడిన బైపోల్ లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు. మాగంటి సునీత రెండవ స్థానానికి పరిమితం కాక బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ గల్లంతయింది పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధికి 23 నెలల కాంగ్రెస్ పాలన మధ్య జరిగిన ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం నవీన్ యాదవ్ కు అండగా నిలబడ్డారు కాగా ఈ ఉప ఎన్నికల్లో ఇండిపెండెంట్ లు ఇతర అభ్యర్థులు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ సెంటిమెంట్ ఆస్త్రాన్ని ప్రయోగించిన కూడా అది పనిచేయలేదని చెప్పవచ్చు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత అన్ని పార్టీల కంటే ముందే బిఆర్ఎస్ ఆయన సతీమణి మాగంటి సునీతకు టికెట్ ఖరారు చేసి ప్రచారం ప్రారంభించిన కూడా జూబ్లీహిల్స్ ప్రజలు అధికార కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. దీంతో గులాబీ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది రాష్ట్రంలో చివరిగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు వరుసగా బిజెపి కైవసం చేసుకున్నప్పటికీ జూబ్లీహిల్స్ లో ఆ సత్తా నిలబెట్టుకోలేకపోయింది ఇక్కడ బిజెపి పార్టీ అడ్రస్ గల్లంతయిందని చెప్పవచ్చు కాగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తన హయాంలో సికింద్రాబాద్ జూబ్లీహిల్స్ రెండు ఉప ఎన్నికల్లో తన స్థానాన్ని సుస్థిరపరచుకున్నారు. ఘన విజయం దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోతున్నారు.

# ఈనెల 15న చలో కామారెడ్డి బీసీ సభను జయప్రదం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 14 హైదరాబాద్ ఈనెల 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ ఆక్రోశ సభ జరగనున్నదని, సభకురాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో బీసీలు హాజరై విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ ఆక్రోశ సభ కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బిజెపి చేస్తున్న మోసాన్ని మరియు బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ వైఖరిని నిరసిస్తూ ఈ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేతకు గురౌవుతూనే ఉన్నారని, ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్యా పరంగా వ్యాపార పరంగా జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం లభించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో వివిధ రూపాల్లో బీసీలు ఉద్యమాలు ఆందోళనలు చేపట్టడం వల్ల తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి కులగణన చేపట్టి రాష్ట్ర శాసనసభలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వాలని బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అట్టి బిల్లును ఆమోదించకుండా అడ్డుపడి బీసీలను నిలువునా మోసం చేసిందని అందుకు నిరసనగా జరిగే ఈ సభా కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా బీసీ సోదరి సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవి రెండ్ల నాగేంద్రబాబు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు శ్రీను కొమ్రరాజు వెంకట్ కాపర్తి శ్రీను, ముషం నరసింహ, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ కీత భద్రయ్య చంద్రమౌళి బత్తిని శ్రీనివాస్ గౌడ్ గోపిశెట్టి సతీష్,వీరాచారి కొండా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెంతా తుఫాను ప్రభావంతో
# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం మెంతా తుఫాను ప్రభావంతో నష్టపోయిన వరి, ప్రత్తి,మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల తహసీల్దార్ కి, వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ ,భయంకరమైన వర్షాలు గాలులు సంభవించి రైతులు పండించిన పంట తీవ్రంగా దెబ్బతిన్నాయి అని అన్నారు,వరి ప్రత్తి మొక్కజొన్న పంటలు పూర్తిగా నీట మునగడం దీనికి తోడు ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి మొలికెత్తినవి అని,రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులను ఆదుకోవాలని పంట నష్టం మరింత పెరిగే అవకాశం ఉందిఅని పూర్తిస్థాయిలో అంచనా వేసి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలన్నారు, వరి పంటకు ఎకరాకు 40,000 చొప్పున పత్తి పంటకు 60 వేల రూపాయల చొప్పున మొక్కజొన్న పంటకు 30000 రూపాయలు చొప్పున రైతులకు తక్షణ సహాయం అందించాలని తేమశాతం లేకుండా ప్రభుత్వం నేరుగా వరి పత్తి మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని అన్నారు, దొడ్డు రకం ధాన్యానికి 500 బోనస్ పత్తికి 475 బోనస్ ఇవ్వాలన్నారు, కేంద్ర ప్రభుత్వం పత్తి అమ్మకం పైనఆంక్షలు విధించడం దుర్మార్గమన్నారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కి అందించారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎడబోయిన రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు మినలాపురం ఎల్లయ్య ఉప్పల గాలయ్య బోదాసు సుధాకర్ సీనియర్ నాయకులు రావుల రవీందర్ రెడ్డి బోడబట్ల బాలరాజు రామగల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది కొమ్మూరి

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బాల్నే రాజేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బాల్నే రాజేష్ మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధి గురించి ఎల్లప్పుడూ పరితపించే రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిఅని అలాంటి నాయకున్ని విమర్శించే స్థాయి జితేందర్ రెడ్డి ది కాదు అని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వడగండ్ల వర్షాలకు పంటలు నష్టపోయి నప్పుడు ఎకరానికి పదివేలు ఇస్తా అని మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలోప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నారు , కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూడలేకనే, బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు, ప్రతి ఊరిలోబెల్ట్ షాపులు పెట్టించింది బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆరోపించారు

ఈ కార్యక్రమంలో సిద్దులగుట్ట మాజీ చైర్మన్ గాలి కృష్ణ, సిద్ధుల గుట్ట డైరెక్టర్ ఇమ్మడి తిరుపతి రెడ్డి, కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్నే రమేష్ మరియు కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి దర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక గోదావరిఖని చైతన్యపురి 14వ డివిజన్ కార్పొరేషన్ ఏరియాతడి పొడి చెత్త పై అవగాహనరామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆదేశాల మేరకు చైతన్యపురి కాలనీలోని ప్రజలకు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి చెత్త ట్రాలీలో వేయాలని మరియు తడి చెత్త తో ఎరువు పొడి చెత్తను రీసైక్లింగ్ ఉపయోగించుకోవాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కన్సల్టెంట్ కరుణాకర్ మహేందర్ ఏరియా శాంట్రో ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం మరియు ఆడెపు శ్రీనివాస్ వార్డ్ ఆఫీసర్ సాయి ఏరియా ఆర్ పి సిబ్బంది పాల్గొన్నారు



మన సాక్షి గొంతుగోదావరిఖనినిరామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ గారి ఆదేశాల మేరకు 21వ ఎల్కలపల్లి గేట్ డివిజన్ లోనే జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలు ముళ్లపొదలను తొలగించి పాఠశాల పరిసర ప్రాంతాలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో శుభ్రపరచడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల ఆట స్థలము కిచెన్ గార్డెన్ స్థలాలను చదును చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వాట్ ఆఫీసర్ సాయి తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# జి ఎన్ ఎస్ ఎస్ సర్వే రోవర్ ను ప్రారంభించిన



మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం తాహా శీ ల్దార్ కార్యాలయం ఆవరణలో నూతనంగా వెలువడినటువంటి జి ఎన్ ఎస్ ఎస్ రోవర్ రైతులకు రైతుల భూమి హద్దులు తక్కువ సమయంలో కొలవటానికినూతనంగా వెలువడినటువంటి జి ఎన్ ఎస్ ఎస్ సర్వే రోవర్ పరికరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తాహాశీ ల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూ ము రవీందర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూమి సరిహద్దులను కొలిచే జి ఎన్ ఎస్ ఎస్ సర్వే రోవర్ ను జిల్లా కలెక్టర్, జిల్లాలోని ప్రతి రెవెన్యూ కార్యాలయల లొ అందించి రైతులకు తక్కువ సమయంలో భూమి సరిహద్దులను ఒక్కరే సర్వేర్ తో పనిచేసే విధంగా హద్దులను నిర్ణయించి రైతులకు చూపించే యంత్రమే జి ఎన్ ఎస్ ఎస్ సర్వే రోవర్ అని దీనిని మన మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే గత కొద్ది సంవత్సరాల క్రితం మనం భూమి హద్దులను కొలవాలంటే కొద్ది రోజులు గడిచేది కానీ ఇప్పుడు ఈ పరికరం ద్వారా నిర్ణీత సమయంలో మన ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని దీనికి సహాయ, సహకారాలు అందించినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్, జిల్లా సర్వే అధికారులకు వారి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గం తాహాశీ సిల్దార్ తూమూ రవీందర్ పటేల్, డిప్యూటీ తాహాశీ ల్దార్ మల్యాల తిరుపతి, మండల సర్వేయర్ లలిత కుమారి, సీనియర్ అసిస్టెంట్ త్రివేణి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గిర్ధవార్లు శ్రీమన్, రమేష్, సర్వేర్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి మృతి.



జగిత్యాల జిల్లా నవంబర్ 14 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంలోని రంగధామునిపల్లి గ్రామంలోశుక్రవారం రంగ దామునిపల్లి గ్రామానికి చెందిన ఈర్తి హనుమంతు 47 సంవత్సరాలు, కులం యాదవ, గత కొన్ని సంవత్సరాల నుంచి ఆరోగ్యం బాగా లేనందున మానసిక పరిస్థితి బాగాలేక రంగదాంపల్లి గ్రామ శివారులో గల మామిడి చెట్టుకు ఉరివేసుకొని మరణించినాడని మృతుని భార్య ఈర్తి మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి హెడ్ కానిస్టేబుల్ వివెంకటేశం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది.

# 60 రోజులు అన్నదానం ప్రారంభం...



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని పారిశ్రామి కప్రాంతం.ఆలయం కమిటీ వ్యవస్థాపకులు అనుమ భద్రయ్య గురు స్వామి...కొత్తగా నిర్మించిన అన్నదాన మండపం లో శనివారం నుండి నిత్య అన్నదానాలు...శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, గౌతమి నగర్ లో శనివారం నుండి అన్నదానాలు ప్రారంభం అవుతున్నట్లు అయ్యప్ప ఆలయం కమిటీ ఫౌండర్ అనుమ భద్రయ్య గురు స్వామి తెలిపారు. చుట్టూ ప్రక్కల ఉన్న అయ్యప్ప భక్తులు, స్వాములు అందరూ ఆహ్వానితులేనని ఆయన అన్నారు. 48 వ సారి శబరిమల యాత్ర చేయబోతున్న అనుమ. భద్రయ్య గురు స్వామి నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. భక్తి శ్రద్దలతో ఈ పారిశ్రామిక ప్రాంతం లో గత 47 సంవత్సరాలనుండి శ్రీ అయ్యప్ప సన్నిధానం లో ఉంట్టు, కొంతమంది తో ప్రారంభించి శ్రీ అయ్యప్ప చల్లని దయతో ఆయన ఆలయాన్ని అభివృద్ధి చేయించే గొప్ప కార్యసిద్ధి నా పై ఉంచడం నా తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యమేనని ఆనందం వ్యక్తం చేస్తూ చెప్పారు. ఎంతోమంది కి అయ్యప్ప మాల ధారణ చేసే గొప్ప వరం ఆయనకు దక్కినందుకు శ్రీ అయ్యప్ప స్వామి వారికి జన్మ, జన్మ ఋణపడి ఉంటామని వివరించారు. ఆ భగవంతుని చల్లని చూపు దాతలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రతి రోజు అయ్యప్పను వేడుకుంటున్నట్టు ఆయన తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులందరికి స్వామి శరణం చెప్పారు.శనివారం ప్రారంభం అయ్యే అయ్యప్ప అన్నదానానికి స్వాములు, భక్తులు అందరూ తరలి వచ్చి శ్రీ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు కడవెల్లి రవీందర్ అయ్యప్ప స్వామి.అనుగ్రహం పొందాలని ఆయన కోరారు



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం..

జగిత్యాల జిల్లా నవంబర్ 14 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో నేడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచి సంబరాలు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ మాజీ సర్పంచ్ లు రేవెళ్ల సత్యనారాయణ గౌడ్ చిర్ర గంగాధర్ ఈర్నాల రాజేశ్వరరావు రెవెల్ల లింగయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి అత్తెన శివయ్య కట్ట లక్ష్మణ్ రావు కొక్కుల జలంధర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతమ్ రాజ్ ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు ఆకుల సుమన్ గౌడ్ గడప రవి ఎల్లాల లింగారెడ్డి సట్ట ఎల్లయ్యా లక్ష్మణ్ బొల్లిశెట్టి నరేష్ గురిజాల బుచ్చిరెడ్డి తడగొండ విజయ్ దేవరకొండ శ్యామ్ తాడూరి సత్యనారాయణ కసారపు ప్రవీణ్ గౌడ్ చెవులమద్ది గంగాధర్ మజ్జు రవి గంగన్న ఓర్సుల రవి విక్రమ్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్ల విక్రమ్ రెడ్డి ప్రశాంత్ సుధీర్ ప్రవీణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో పిటిఎ మీటింగ్ ఘనంగా

మన సాక్షి గోంతుక న్యూస్//గండీడ్ ప్రతినిధి: చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్‌టీచర్స్ మీటింగ్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆనందంగా నేర్చుకునే పాఠశాల వాతావరణం, వారి అభ్యాస ప్రమాణాలు, హాజరు శాతం వంటి అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు.

విద్యార్థుల చదువులో మరింత పురోగతి కోసం ఇంట్లో హోంవర్క్‌పై తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఉపాధ్యాయులు సూచించారు. పాఠశాలలో నాణ్యమైన బోధన అందుతున్నందుకు తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, పిల్లల భవిష్యత్తు కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థుల భాగస్వామ్యం మరింత బలపడుతుందనే నమ్మకాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, ఉపాధ్యాయుడు బి. మల్లేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 72వ జాతీయ సహకార సంఘం వార్షికోత్సవ
# వేడుకలు ఘనంగా

మన సాక్షి గోంతుక న్యూస్//గండీడ్ ప్రతినిధి: గండీడ్ మండల కేంద్రంలోని ఉమ్మడి గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72వ జాతీయ సహకార సంఘం వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ సహకార సంఘం జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి ప్రారంభం పలికారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. సంఘం అందిస్తున్న రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలను రైతులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు వార్షికోత్సవ వారోత్సవాలు కొనసాగనున్నందున రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆశన్న, సిబ్బంది ఖాజా, వెంకటయ్య, గోవర్ధన్, చెన్నయ్య, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ జరిగిన సాధారణ ఎన్నికల్లో అధిక స్థానాల్లో బిజెపి

మన సాక్షి గొంతుక గోదావరిఖనిబీహార్ లో జరిగిన సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ కూటమి అత్యధిక స్థానాలు సాధించిన సందర్భంగా ఈరోజు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమరపు లావణ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈసందర్భంగా లావణ్య గారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బీజేపీ విజయం సాధిస్తుందని ఆమె తెలిపారు బీహార్ లో బీజేపీ కూటమికి ఓట్లు వేసిన అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు మాతంగి రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,మాజీ జిల్లా కార్యదర్శి మహావాది రామన్న,మాజీ కాన్సిలర్ దాసరి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బూడిద రమేష్,మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్,అడ్డూరి రాజేష్, గోపగాని నవీన్ గౌడ్,మంద శ్రీనివాస్,నాయకులు కుమ్మరి మల్లేష్, సునీల్, వడ్డేపల్లి సదానందం తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరోసారి స్పష్టమైంది.





తిరుమలాయపాలెం,మన సాక్షి గొంతుక న్యూస్, నవంబర్ 14:జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరోసారి స్పష్టమైందని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులుకట్టూరిశ్రీనివాస్,మోరపాక నాగయ్య అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు..ఈసందర్భంగావారు మాట్లాడుతూ..రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని, ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ ప్రతినిధి: నంచర్ల ఎక్స్ రోడ్డులోని శ్రీ అక్షర గ్రామర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల పరిపాలన, బోధనా బాధ్యతలను స్వయంగా చేపట్టడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులు నిర్వహిస్తూ నాయకత్వం, బాధ్యతా పరమైన స్వభావం, తరగతి నిర్వహణ వంటి అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా విద్యార్థులలో జిల్లాధికారి పాత్రను హిమ బిందు, జిల్లా విద్యాధికారి పాత్రను వరుణ్ తేజ్, మండల విద్యాధికారి పాత్రను పల్లవి, ప్రధానోపాధ్యాయుల పాత్రను కార్తీక్, ఉప ప్రధానోపాధ్యాయుల పాత్రను వివేకవర్ధన్, పాఠశాల ప్రతినిధి పాత్రను వివేక్ నిర్వహించారు. మొత్తం 52 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది.

# రుసుంపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



మన సాక్షి గోంతుక న్యూస్//గండీడ్ ప్రతినిధి:గండీడ్ మండలం రుసుంపల్లిలోని మండల కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం పరిపాలన దినోత్సవాన్ని విశేషంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థిలో నాయకత్వం, బాధ్యత, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.ఒకరోజు పాటు పాఠశాల పరిపాలన బాధ్యతలను విద్యార్థులే నిర్వహించడం విశేషం. 8వ తరగతి విద్యార్థిని అక్షిత ప్రధానోపాధ్యాయురాలిగా, సౌమ్య ఎంఇఓగా, పావని డిఇఓగా బాధ్యతలు చేపట్టి సిబ్బంది హాజరు, తరగతుల పర్యవేక్షణ, విద్యార్థుల క్రమశిక్షణపై నిర్ణయాలు తీసుకుని నిజ జీవిత అనుభవాన్ని పొందారు. మొత్తం 28 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించి బోధన అనుభవాన్ని స్వయంగా ఫీలయ్యారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.యం. చంద్రకాంత్ మాట్లాడుతూ “ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. తమలోని నాయకత్వ గుణాలు వెలికితీసేందుకు ఇది ఒక మంచి వేదిక. భవిష్యత్తులో కలెక్టర్, డాక్టర్, ఐపీఎస్, ఆర్మీ ఆఫీసర్ వంటి ఉన్నత లక్ష్యాలకు విద్యార్థులు సిద్ధం కావాలి” అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రశాంత్ రెడ్డి ని అడిగే స్థాయి నీది కాదు

**కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్**



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** వడగండ్ల వర్షం పడి బచ్చన్నపేట మండలంలో రైతులు భారీగా నష్టపోతే ఆనాడు రైతు బంధు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఇప్పటి ఎమ్మెల్యే ఒక్కనాడు అయిన ఒక్క రైతు నైన పరామర్శించడానికి వచ్చిండా, లేదా నష్టపరిహారం చెల్లించిండా, మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని రైతులు మీకు ఇప్పుడు గుర్తుకు వచ్చి రా అని కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన జన్మదిన వేడుక లకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఆ జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు ప్రేమతో జరిపిన వేడుకలు తప్ప పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ని అడిగే స్థాయి నీది కాదు ఇమ్మడి జితేందర్ రెడ్డి అని హెచ్చరించారు. రైతులకు ప్రజల కష్టాల గురించి తెలిసి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వమని అది జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. మరోసారి కొమ్మురి గురించి ఎలాంటి వాక్యాలు చేసిన ఖబర్దార్ అని హెచ్చరించారు.

# రాబోయే ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..








**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల ఇన్చార్జి బండ కింది హరిబాబు, మాజీ ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో బై ఎలక్షన్ రిజల్ట్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రభుత్వ పని తీరుకు రిఫరెండంగా భావించడం జరిగింది. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో గెలిపించాయి,ఇక ముందు ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ దే విజయం అని, రాబోవు కాలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది అని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్, జిల్లా యువ నాయకులు జిల్లా సందీప్, మట్టి బాలరాజు ,పిన్నింటి నారాయణరెడ్డి, ఈదులకంటి వేంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ ,ఓబీసీ సెల్ చెరుకూరి శ్రీను, దిడిగా రమేష్, దత్తరపు నరేష్, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, గుర్రం బాలరాజ్, దేవరకొండ రమేష్, నీల రమేష్ యూసుఫ్ ,మల్లేష్, రాజయ్య, ఎల్లారెడ్డి ,లక్ష్మయ్య, బాబూ, రాము, యూత్ నాయకులు నాగరాజు, కంఠం కరుణాకర్, చింతల కర్ణాకర్ ,అఖిల్, అభి, రాజేష్ ,సమ్మేష్, మధు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లింది..

## మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీ తో గెలుపొందడం తో ,ఇది రేవంతన్న పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీర్పు అని మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీ కి కాలం చెల్లిందని,బిజెపి పార్టీ ని తెలంగాణ ప్రజలు నమ్మే స్థితి లో లేరని అన్నారు..కాంగ్రెస్ పార్ట్ ని ప్రజలు నమ్ముతున్నారని సంక్షేమ పథకాలు అమలుఅవుతున్నాయని ఇంకో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అధికారంలో ఉంటుందని అన్నారు.

# ఎలికట్టలో ఘనంగా పంచామృతాభిషేకం



**షాద్‌నగర్ నవంబర్ 14 (మన సాక్షి)**ఎలికట్ట అంబాభవాని మాత దేవాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పంచామృతాభిషేకం ఈ వారం మరింత భక్తిశ్రద్ధలతో జరిగింది. దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో, అయోధ్యపూర్ తండాకు చెందిన లింబ్య నాయక్ దంపతులు స్వయంగా పాలు, పెరుగు, తేనె, గంగాజలం, పంచదారలతో అమ్మవారికి అభిషేకం చేశారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. అర్చకులు శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు నారం వెంకట్రాంరెడ్డి, బోయినపల్లి ఆంజనేయులు గౌడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కమిటీ చైర్మన్ ముత్యాలరాజు మాట్లాడుతూ, “అమ్మవారి ఆశీస్సులతో ఎలికట్ట గ్రామం సుభిక్షంగా ఉండాలి. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరం” అన్నారు.కమిటీ సభ్యుడు నారం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ, “ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం కార్యక్రమం కూడా చేపడుతున్నాం” అని తెలిపారు.షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.




# ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్‌కు ఘన సన్మానం

**షాద్‌నగర్, నవంబర్ 15 (మన సాక్షి)**బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాంతి కిరణ్ తొలిసారిగా మహబూబ్‌నగర్ ప్రెస్ మీట్ ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న సందర్భంగా, షాద్‌నగర్‌లో ఆయనకు ఘన సన్మానం లభించింది.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంకనోళ్ల వెంకటేష్, ఎస్సీ మోర్చా షాద్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ అంతిగారి నరేష్ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా అభినందించారు.“ఎస్సీ మోర్చా బీజేపీకి వెన్నెముక” కాంతి కిరణ్సన్మానం సందర్భంగా మాట్లాడుతూ కాంతి కిరణ్ “బీజేపీ పార్టీలో ఎస్సీ మోర్చాకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది”“పార్టీలో ఎస్సీల శాతం అధికం%% వారి అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం”“ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఎస్సీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయి” అని పేర్కొన్నారు.అలాగే ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పాల్గొన్నారు.కొండ్రు పురుషోత్తం, నాగరాజు తదితర బీజేపీ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు ఆశీర్వచనం



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో..నడికుడ శివ మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ అన్నారు.జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల శివ హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నూటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని రేవంత్ రెడ్డి వ్యూహం మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ నడికుడ శివ కృతజ్ఞతలు తెలిపారు..

# ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే......



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీ ఓట్లతో గెలుపొందడంతో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ కి ఎదురులేదని, కాంగ్రెస్ పార్టీ అంటే పేదల సంక్షేమం కోరే ఏకైక పార్టీ అని అన్నారు. అందుకే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి పట్టాం కట్టారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన విధంగా అన్ని పథకాలు అమలు చేసిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, పడమటికేశవపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, వల్లాల సత్యనారాయణ, పర్వతం యాదగిరి, వద్ది ఎల్లయ్య, పస్తం పోచయ్య, చింతల కర్ణాకర్, గంగారబోయిన మహేందర్, నాగభూషణం, కళ్యాణ్ రామ్,నీల కృష్ణ, అఖిల్ మాల ,రాములు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు మద్దతు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా,తమ ప్రాంతంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆశించవచ్చని మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, పేర్కొన్నారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని, ప్రజల అవసరాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు




# విద్యార్థినీలకు స్కూల్ బ్యాగ్ పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బండారు సరోజినీ దేవి మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాతా పితరులుసేవాసదనం ఉచిత వృద్ధాశ్రమ నిర్మాత స్వాతంత్ర సమరయోధులు కవి రచయిత కీర్తిశేషులు బండారు చిన్న రంగారెడ్డి శతజయంతి మహోత్సవం మాతా పితరులుసేవాసదనంఇబ్రహీంపట్నం,సెనగపల్లి సువర్ణరత్నం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలో విద్యార్థినిలకు ఉచితంగా 400 బ్యాక్ ప్యాక్ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా సయ్యద్ జమీల్ భాషా, కమాండెంట్ థర్డ్ బెటాలియన్ టి జి పి ఎస్, శనగపల్లి సువర్ణ రత్నం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బావన్నారాయణ, మాతా పితరుల సేవాసదనం ప్రెసిడెంట్ శనగపల్లి ఆదినారాయణ, రిటైర్డ్ ఐజి విజయ కుమార్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు నాయిని సత్యనారాయణ,శ్రీ భర్తాకి జగన్, పాఠశాల చైర్మన్ షాలేహ బేగం, అంకిత హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి మణికంఠ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్ కు పేరు ప్రఖ్యాతలు తేవాలని, ఉన్నత భావిభారత పౌరులుగా దేశానికి వెన్నెముకగా నిలవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అతిథులను అలరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాతా పితరుల సేవాసదనం వైస్ ప్రెసిడెంట్ కొల్లా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించబడిన మాత పితరుల ఆశ్రమం మేనేజర్, సిహెచ్ జానకి రామ రావు ,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత,ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో నవంబర్ 12 వ తేదీన జనగామ పట్టణంలోని గీతాంజలి,శ్రీ అరబిందో,సేజ్, గౌతమ్ మోడల్,ఆదర్శ, సాన్ మారియా హైస్కూల్స్ విద్యార్థులకు "రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీ బహుమతులను నవంబర్ 14వ తేదీన వారి వారి పాఠశాలల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



# ఖేల్ ఖతం దుకాణం బంద్!



కేశంపేట/షాద్‌నగర్, నవంబర్ 15 (మన సాక్షి గొంతుక)జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన ఘన విజయం రాష్ట్ర రాజకీయాలకు కొత్త దిశ చూపిందని మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. "బీఆర్‌ఎస్‌కు ఖేల్ ఖతం ప్రజలు తీర్పు చెప్పారు"విజయంపై స్పందించిన ఆమె మాట్లాడుతూ"జూబ్లీహిల్స్ గెలిచిన క్షణం నుంచి బీఆర్‌ఎస్‌కు ఖేల్ ఖతం. దుకాణం బంద్! నోరు పారేసుకున్న బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు సమాధానం చెప్పాలి.""ప్రజలు ముందుగానే కాంగ్రెస్ వైపు శుభసూచనలు పంపించారు కానీ ప్రతిపక్షం అర్థం చేసుకోలేదు." అని ఘాటు వ్యాఖ్యలుచేశారు."అభివృద్ధి.సంక్షేమమే గెలిచింది"ఆమె ఇంకా పేర్కొంటూ"సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం,స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిబద్ధత,కాంగ్రెస్ కార్యకర్తల పట్టుదల%ొ%"ఈ మూడు కలిసి జూబ్లీహిల్స్‌లో చరిత్ర సృష్టించాయని ప్రశంసించారు. ఈ విజయం సమిష్టి శ్రమ ఫలితం అని, ప్రతి కార్యకర్తకు, పార్టీకి, ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఇది ప్రజల తీర్పు సమత ప్రకాష్




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ....జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్, అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆమె హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నూటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని రేవంత్ రెడ్డి వ్యూహం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు..

# కొమురవెల్లిలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: నవ భారత నిర్మాత, తొలి ప్రధాని, భారతరత్న, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కొమురవెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కాయితా శ్రీనాథ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల సెక్రటరీలు సార్ల లింగం, జంగని రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ సెక్రటరీ లు ఉప్పల వంశీకృష్ణ, యేనిశెట్టి కిరణ్, టౌన్ అధ్యక్షుడు గుండా మహేష్, సోషల్ మీడియా యూత్ కొఆర్డినేటర్ కొయ్యడ ప్రశాంత్, దండు రమేష్, సిపిఐ నాయకులు బాల్ మెహన్, సుధాకర్, తుపాకులు కిషన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ ప్రతినిధి: నంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులయ్యే రోజుగా ప్రత్యేక కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. వివిధ తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో పాఠాలు బోధించి తమ బోధనా ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ఎం. సురేందర్ రెడ్డి ప్రారంభించి పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఇలాంటి కార్యాక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:)జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అఖండ విజయం



సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ కిచ్చన్న కార్యాలయం వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, నాయకులు తో కలిసి పెద్ద ఎత్తున టపాసులు (బాణసంచా) పేల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ఘన విజయానికి ఏకైక కారణం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు. పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు. కుట్రలు తిప్పికొట్టిన ప్రజాతీర్పు: ( బిఆర్ఎస్ ) మరియు బీజేపీ పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఓటర్లు వాటిని తిప్పికొట్టారని, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అభివృద్ధికి పట్టం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసే ఓటర్లు, కాంగ్రెస్ పార్టీని ఆదరించి, విజయాన్ని కట్టబెట్టారని దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం ఖాయం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ శకం కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణను సన్మానించిన కవులు కళాకారుల ఐక్యవేదిక

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**:జనగామ జిల్లాకు వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ ను జనగామ జిల్లా కవులు కళాకారు ఐక్యవేదిక ఘనంగా సన్మానించింది.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ,కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరా చారి,శ్రీ శ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్,తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,డి.ఎస్.పి రాజమహేంద్ర నాయక్,ప్రజా వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,నెల్లుట్ల పౌండేషన్ చైర్మన్ నెల్లుట్ల రవీందర్ రావు,వాస్విక్ పౌండేషన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి,నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** పేదింటి ఆడబిడ్డ వివాహానికి నంది వనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ చారి కూతురి వివాహనికి శుక్రవారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారోజు శ్రీనివాస్ చారీ తదితరులు పాల్గొన్నారు



## పాఠశాల అభివృద్ధి కోసం రూ.10 వేల విరాళం అందజేత

**మన సాక్షి గొంతుక న్యూస్/దేవరుప్పుల:** మండలంలోని మాదాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వర్రె భాగ్య-సతీష్ కూతురు ఆద్య జన్మదినం సందర్భంగా పాఠశాలకు రూ.10 వేల విరాళం అందించి దాతృత్వం చాటుకున్నారు.విరాళాన్ని పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని వారు కోరారు.పదివేల విరాళాన్ని పాఠశాల కోసం వెచ్చించిన భాగ్య-సతీష్ ను పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధి కోసం మరింత విరాళాన్ని అందజేస్తానని వారన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయం

**సత్తుపల్లి నవంబర్ 14 ,మన సాక్షి గొంతుక న్యూస్:**జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు. కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన, కొండా వినయ్ కుమార్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ అద్భుత విజయం ఫలించిన సీఎంరేవంత్ రెడ్డి వ్యూహం : ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లో, సిద్ధారం గ్రామంలో, వినయ్ మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ,హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు మద్దతు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా,తమ ప్రాంతంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆశించవచ్చని, పేర్కొన్నారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని, ప్రజల అవసరాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ యువత. గద్దల రామకృష్ణ. తడకముళ్ళ ప్రసాదు, కిన్నెర,రాంబాబు, తాళ్ల రాజేంద్ర, గోలమూడి కృష్ణయ్య,సాధు వాసు, కిన్నెర శివ,అలివేలు గంధం కిరణ్, వెంకటేశ్వరావు, గద్దల మహేష్,గ్రామ పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించడం మన అందరి బాధ్యత

**మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం రూరల్**:మండలంలోని నెల్లుట్ల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మదినం రోజున బాలల దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థులకు సాంప్రదాయ క్రీడలను ఆడించడం,ఆటపాటలతో ఎంతో హుషారుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత దేశ పౌరులు పిల్లల ఎదుగుదల ఆధారంగానే దేశ భవిష్యత్తు ఉంటుంది.విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడం,విలువలతో కూడిన విద్యను,పిల్లల సర్వతోముఖాభివృద్ధికై తోడ్పాటును అందించడం,బాలల హక్కుల గురించి అవగాహన కల్పించడం,వారి అభిప్రాయాన్ని గౌరవించి ఉన్నతమైన జీవితాన్ని గడిపేలా తయారు చేయడం మన ముందు కర్తవ్యమని,ఆరోగ్యవంతమైన బాల్యాన్ని అందించడం మన బాధ్యత అని తెలిపారు.బి.ఎడ్ శిక్షణార్థులు తాము తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను చూపిస్తూ వివరించడం జరిగింది.విద్యార్థిని,విద్యార్థులు నృత్యం,చిత్రలేఖనం, ఉపన్యాసం,క్విజ్, వ్యాసరచన,నాటకం ప్రదర్శించడం జరిగింది.ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ స్వంత ఖర్చుతో విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంజమూరి శ్రీలత,కుందా జ్యోతి,వంటేరు మహిపాల్ రెడ్డి,గూడూరు అనిత, జోవ్వరపు మల్లేశ్,జాటోతు గోర్సింగ్,మహ్మద్ షకీల్ మొహియుద్దీన్,దరావత్ స్రవంతి,ఉమారాణి,బి.ఎడ్ శిక్షణార్థులు గూడ రాధిక,పెండ్లి రాజేశ్వరి,బండి శ్రావణి,నాద్ర తబసుం,గిరబోయిన పూజిత, కద్దూరి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ఆహార పొట్లాల పంపిణి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ రూరల్:**జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన గానుగుపహాడ్ గ్రామంలోని స్కూల్లో చిన్న పిల్లలకు 65 బ్యాగులు మరియూ నోట్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది.అలాగే పూర్వ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ పుట్టినరోజు సందర్బంగా సంజీవిని హాస్పిటల్ లో 30 మందికి షుగర్ మరియు బీపి పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ చైర్మెన్ లయన్ బైరు,క్లబ్ కార్యదర్శి కాముని వరప్రసాద్,క్లబ్ కోశాదికారి దాసరి సుమన్, శ్రీరాం శ్రీనివాస్,యాట వెంకటేశ్వర్లు,భోగ కైలాసం,పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంబరాలు



**మన సాక్షి గోంతుక న్యూస్// గండీడ్ ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో గండీడ్ మండల కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంలో మునిగిపోయాయి. ఫలితాలు వెలువడిన వెంటనే మండల పరిధిలోని వెన్నచెడు గ్రామంలో పార్టీ కార్యకర్తలు చేరుకుని సంబరాలు ప్రారంభించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, వెన్నచేడ్ మాజీ సర్పంచ్ జి. పుల్లారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణసంచా పేల్చి, నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని విజయోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పులేందర్ రెడ్డి సహా పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు, మండల పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ విజయం నేపథ్యంలో మండలవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**:జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ“జూబ్లీహిల్స్ విజయం ప్రజల తీర్పు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపాలనపై ఉన్న విశ్వాసానికి ఇది ప్రతీక.అభివృద్ధి, సంక్షేమం,సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ తీసుకుంటున్న నిబద్ధతను ప్రజలు మరల ధృవీకరించారు.తెలంగాణ అంతటా కాంగ్రెస్ విజయ పథం కొనసాగుతుంది.”విజయోత్సవాల్లో పటాకుల కార్యక్రమం, మిఠాయిల పంపిణీ,నాయకుల సందేశాలు జరిగాయి.జూబ్లీహిల్స్ విజయం రాష్ట్ర కాంగ్రెస్‌కు నూతన శక్తినిచ్చిందని, భవిష్యత్ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పని చేస్తామని ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,పలు మండలాల అధ్యక్షులు,మార్కెట్ డైరెక్టర్స్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమం విజయవంతం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు చెందిన ఆంటి-నార్కోటిక్ సెల్ ‘నిరామయ తరంగ’ మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ద్వారా విస్తరిస్తున్న మాదకద్రవ్య ముప్పు, బాధ్యతాయుత నిర్ణయాల మీద అవగాహన పెంపునకు ఈ కార్యక్రమం దోహదపడింది. కార్యక్రమానికి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ టి. కోటిరెడ్డి, టిజీఎనేబీ స్పెషల్ ఎస్పీ పి. సీతారాం, మాజీ డిజిపి టి. పి. దాస్, రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి, టిజీఎనేబీ సీనియర్ అధికారి స్టినికస్ రావు తదితరులు హాజరయ్యారు. వందేమాతరంతో కార్యక్రమం ప్రారంభమైంది. స్వాగత ప్రసంగంలో నోడల్ ఆఫీసర్ వి. మధుసూదనరావు ‘నిరామయ తరంగ’ లక్ష్యాలను వివరించారు. విద్యాసంస్థలు డ్రగ్ నివారణలో ముందుండాలని వైస్ ఛాన్సలర్ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. యువతలో అవగాహన, క్రమశిక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన అతిథి ఎస్పీ సీతారాం మాదకద్రవ్య నెట్వర్కుల పని తీరు, యువతపై వాటి ప్రభావాలను వివరించారు. చిన్న అలవాట్లు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. మాజీ డిజిపి టి.పి. దాస్ నిజ జీవిత సంఘటనలను పంచుకున్నారు. భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈగిల్ ఫోర్స్ నిర్వహించిన ఇంటరాక్టివ్ యాక్టివిటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యం, జట్టు భావంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్లబ్ ఐనా సభ్యులు వినీతా, కీర్తి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు హర్షిత్, శ్రేయ గుప్తా కార్యక్రమ నిర్వహణలో భాగమయ్యారు. రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి అందరికీ ధన్యవాదాలు తెలియజేయగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

# ఖేల్ ఖతం దుకాణం బంద్!

## అభివృద్ధి, సంక్షేమాలకు ఆశీర్వచనం

### మహదేవుని శ్రీనివాస్, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సంబంధించిన ఫలితాలలో భాగంగా శుక్రవారం రోజు కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల మహదేవుని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. నోరు పారేసుకున్న టిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపుకు మళ్ళీ శుభపరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని, రేవంత్ రెడ్డి వ్యూహం, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి, కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని, ఈ విజయంలో పాలుపంచుకున్న జనగామ నియోజకవర్గ నాయకులకు, ప్రతి కార్యకర్తకు అందరికీ మహదేవుని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్



**సత్తుపల్లి నవంబర్ 14మన సాక్షి గొంతుక,** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ,మట్టా, చెన్నారావు ,పట్టణంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట చెన్నారావు మాట్లాడుతూ, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,విజయం గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన సంక్షేమ పథకాలు మరియు.జూబ్లీహిల్స్ లో ప్రజా పాలన ప్రభుత్వంలో, ప్రజలు అందించిన ఈ విజయం తో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన నవీన్ యాదవ్ కి, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేస్తూ కార్యకర్తల యొక్క కష్టం వృధా కాలేదు అని ఇలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కూడా ఇలాగే భారీ మెజారిటీతో గెలిపించుకోవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమాన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** దేశంలో బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని, ఆ విధంగానే అక్రమ పద్ధతుల్లో బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని గున్ గల్ లో సిపిఐ ఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ బీహార్ లో బిజెపికి వ్యతిరేకంగా ఉన్న లక్షల ఓట్లను తొలగించిందని ఆ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఆర్జేడి, అదేవిధంగా లెఫ్ట్ పార్టీలు పదేపదే చెప్పాయని గుర్తు చేశారు. ఆ విధంగానే బీహార్ లో ఎన్నికల ఫలితాలు వచ్చాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలైన సిబిఐ, ఈడిఐ, ఎన్నికల సంఘం పద్ధతులను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు అనుగుణంగా ప్రజలు చైతన్యం కావలసిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాడాలని కోరారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బీసీల రిజర్వేషన్ తోనే విజయం సాధించిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు పండించిన పత్తి పంటను షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. పండించిన పత్తి పంటకు మద్దతు ధర లభించేలా అధికారులు చూడాలని తెలిపారు. సీసీఎల్ సెంటర్లను వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కిసాన్ యాప్ తోనే రైతులకు సమస్యలను తెచ్చిపెట్టిందని మండిపడ్డారు. పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాచారం మండల పరిధిలోని ఫార్మా బాధిత గ్రామాలైన మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ధ గ్రామాల్లో నిషేధిత జాబితాలో ఉన్న రైతు పేర్లను వెంటనే తొలగించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులందరికీ ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలు పొందేలా చూడాలని అన్నారు. మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామ రెవెన్యూ కు సంబంధించి 127, 68, 19 సర్వే నెంబర్లలో ఉన్న భూములకు బహిరంగ మార్కెట్ కంటే మూడింతలు ఎక్కువ పరిహారం రైతులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో సిపిఐఎం పార్టీ రైతుల పక్షాన వారికి న్యాయం జరగడం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామెల్, డి రామచంద్, కే భాస్కర్, డీ జగదీష్, ఈ నరసింహ, కే జగన్, చంద్రమోహన్, కవిత, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నరసింహ, సిహెచ్ జంగయ్య, రావుల జంగయ్య, అంజయ్య, జగన్, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ విజయంతో.. కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మల్యాల అంగడి బజార్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయి పంపిణీ చేసి విజయత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, వెలుమా లక్ష్మారెడ్డి , దారం ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగ రెడ్డి, మేక లక్ష్మణ్, వీరబత్తిని ప్రసాద్, కంచర్ల లక్ష్మణ చారి , యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగుల పేట సంజీవ్, చెట్టుపల్లి నరేష్, దూడం రామాంజనేయులు, కోరే రెడ్డి, మైపాల్రావు, తాళ్ల హరినాథ్, సతీష్ రెడ్డి, బట్టు విజయ్, కనకట్ల జలంధర్, ఇంద్రసేనారెడ్డి, బండి రవి, కిషన్ రెడ్డి, ఎండి ఇమామ్, భగత్, రామగిరి మురళి, వినయ్, బాబు, కొరేపు వెంకటేష్, రాజేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికైన స్వయం పరిపాలన దినోత్సవం




**మన సాక్షి గొంతుక న్యూస్// మహమ్మదాబాద్ ప్రతినిధి:** బాలల దినోత్సవం సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించింది. రోజువారీ పాఠశాల వ్యవహారాలను స్వయంగా నిర్వహించిన విద్యార్థులు కలెక్టర్, డీఈఓ, ఎంఈఓ పాత్రల్లో వ్యవహరిస్తూ తమ నాయకత్వాన్ని చాటుకున్నారు. నాగేశ్వరి, పావని, శ్యామల లీడర్‌షిప్ పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇదే సందర్భంలో ఎన్‌ఎచ్%-%167 విభాగ ఏఈ సురేందర్ విద్యార్థుల కోసం ముందుకొచ్చి 35 వేల రూపాయల విలువగల టైలు, బెల్టులు, ఐడి కార్డులను 350 మందికి అందించడంతో కార్యక్రమం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యతా భావం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. హెచ్ఎం షమీ, ఇంచార్జి హెచ్ఎం నీలకంఠం, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీహార్లో ఎన్డీఏ విజయంతో... భాజపా నాయకుల సంబరాలు

**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**బీహార్ లో ఎన్డీఏ ప్రభుత్వం ఘనవిజయం సాధించినందుకు బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ లో పటాకులు కాల్చి స్వీట్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ "బిహార్‌లో పట్టు తప్పితే, ఢిల్లీ పీఠం కూలిపోతుంది" అని కాంగ్రెస్ మరియు కొన్ని దేశ వ్యతిరేక శక్తులు వేసిన లెక్కలు, కన్న కలలు.. బిహార్ ఓటరు ముందు పటాపంచలయ్యాయి.కేంద్ర ప్రభుత్వాన్ని అస్థిరం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలహీనపరచాలని చూసిన శక్తుల ఆశలు అడియాశలయ్యాయి.ఓటు చోరీ కాదు! నరేంద్ర మోడీ ప్రజల హృదయాలను గెలిచారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఇవే ఈ రోజు బిహార్‌లో బీజేపీ ప్రభంజనం సృష్టించడానికి కారణం బిహార్‌లో బీజేపీకి దక్కిన ఈ విజయం కేవలం రాష్ట్ర ఫలితం మాత్రమే కాదు.ప్రజలు బీజేపీ వైపు, ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి, సుపరిపాలన వైపు బలంగా ఉన్నారు.ఇది కేవలం ఆరంభం మాత్రమే. బిహార్‌తో మొదలైన ఈ బీజేపీ ప్రభంజనం త్వరలో తెలంగాణ రాష్ట్రానికీ విస్తరించబోతోంది. రాబోయే తెలంగాణ ఎన్నికలలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. కొక్కెర మల్లేశం యాదవ్. కటకం లత. అవుదుర్తి రమ. కొణిదెల రాజన్న. పొన్నం సాయికుమార్. సామ మైపాల్ రెడ్డి. దిండిగాల దేవయ్య. పొన్నగంటి గౌతమ్. గుండేటి గంగారం. హరీష్. నాగరాజ్. హర్షవర్ధన్. రుత్తకిషన్. తడిగొండ రాజు. సాగర్. రాజ్ కుమార్. పరమేష్. జిల్లాల రమేష్. సంత శ్రీకాంత్ రెడ్డి. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసులను ఎత్తివేయాలి

**తిరుమలాయపాలెం నవంబర్ 14 //మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండలంలో పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ రైతులకి అందవలసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక మద్దతు ధరలు లేక అనేక ఇబ్బందులు పడుతూ వారం రోజుల క్రితం కురిసిన ముంతా తుఫాను కారణంగా చేతికొచ్చిన పంట నేలపాలై తడిసి ముద్దయి రైతులు ఇబ్బంది పడుతుంటే అఖిల భారత రైతు కూలీ సంఘం వారం రోజులుగా పంటలను పరిశీలన చేసి మండల కేంద్రాలలో రెవిన్యూ అధికారులను కలిసి జిల్లా కేంద్రంలో కలెక్టర్ గారిని కలిసి వ్యక్తిగత ధరఖాస్తులతో నిన్న 13వ తారీకు నాడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టటం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులను గాని పోలీస్ అధికారులను గాని ప్రభుత్వ కార్యాలయాలను గాని ధ్వంసం చేసినటువంటిది ఏమీ లేదు మా పార్టీ కార్యకర్తల పైన మా రైతాంగం నాయకత్వం పైన అక్రమంగా అన్యాయంగా కేసులు పెట్టి చట్టాన్ని తన చేతిలోకి తీసుకోవడం సరైనది కాదు అని ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడి కొట్లాడే ఎర్రజెండా లాంటి పార్టీలకు మద్దతు తెలియజేయాల్సింది పోయి అక్రమంగా దౌర్జన్యంగా కేసులు పెట్టి నిర్బంధిస్తామని అంటే ప్రజా ఉద్యమాలను అనేక పార్టీలను కలుపుకొని ప్రజా సంఘాలను కలుపుకొని రైతు సంఘాలను కలుపుకొని రానున్న రోజులలో మరో ఉద్యమం చేయటం కూడా సిద్ధం అవుతామని వారు అన్నారు దేశరతగా మా నాయకత్వం పై పెట్టిన కేసులను ఎలాంటి షరతులు లేకుండా ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు పోలే పొంగు నాగయ్య,గొర్రెపాటి వీరస్వామి,అచ్చా ఉప్పలయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సుభహాన్ నాయకులు బ్రహ్మచారి,వెంకటేశ్వర్లు, షబ్బీర్,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 14, (మనసాక్షి గొంతుక):**దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పలు పాఠశాలలలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ మేదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అభినందనలు అందుకున్నారు. కీర్తన, రిత్విక్, శరణ్య, రోహిత్, ప్రవళిక, నిశాంత్ ఉపాధ్యాయులకు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉబ్బని మల్లేశం, ఉపాధ్యాయులు దివ్య, నాజియా, వాజీద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ప్రజలు చరిత్రను తిరగ రాశారు

**మన సాక్షి గొంతుక న్యూస్ : రామక్రిష్ణపూర్ : బీహార్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న** సందర్భంలో మంచిర్యాల జిల్లా



క్యాతనపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో టపాసులు పేలుస్తూ స్వీట్ల తినిపిస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్సింగ్ మాట్లాడుతూ బీహార్ ప్రజలు ఒక చరిత్ర ఆత్మక నిర్ణయం తీసుకున్నారని బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు అలాగే రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు స్థానిక సంస్థలలో బిజెపి సత్తా చాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కూన్సత్ సంతోష్ రామ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వైద్య శ్రీనివాస్, సీనియర్ నాయకులు కట్ట ఈశ్వర చారి, ఎల్లేష్, కేదారి, దేవేందర్,బద్రి సతీష్, ముద్దసాని శ్రీనివాస్, చంద్ర మొగిలి, బద్రి శ్రీను, తదితరులు పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం, జల్లేపల్లిలో సంబరాలు

**తిరుమలాయపాలెం నవంబర్ 14 //మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈనెల 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరుగగా నవంబర్ 14 శుక్రవారం నాడు ఫలితాలు వెలువరించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల పైచిలుకు భారి మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా జల్లేపల్లి గ్రామములో కాంగ్రెస్ నాయకులు, పోట్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. భారీ కేకు కట్ చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా, టపాసులు కాలుస్తూ, కుంకుమలు, రంగులు పూసుకుని, డాన్సులు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు అమితానందంతో నవీన్ యాదవ్ అన్నకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, నినాదాలు చేస్తూ, గ్రామపుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తురక వేణు, భానోత్ వెంకన్న, చిప్పరపల్లి రమేష్, తేజావత్ ఉప్పయ్య, వీరన్న, ఎలక నరసయ్య, రవి, వెంకటేశ్వర్లు, లచ్చయ్య, ఉన్నం వెంకయ్య, రామారావు, నరేష్ ,యుగంధర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నైతిక విజయం బిఆర్ఎస్ పార్టీదే:



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నైతిక విజయం బిఆర్ఎస్ పార్టీదే అని టంగటూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం శంకర్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఓ మహిళపై కాంగ్రెస్ సీనియర్ నాయకులంతా మొత్తం దౌర్జన్యం చేసి గెలిచిందన్నారు. నియోజకవర్గంలో షేక్ పేట, యూసఫ్ గూడ సహా చాలా చోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేసి, ఓటర్లను భయపెట్టి పోలింగ్ ను మేనేజ్ చేశారని ఆరోపించారు. ఇది నవీన్ యాదవ్ సొంత గెలుపు కాదని, రిగ్గింగ్ తో వచ్చిన విజయం అని మాణిక్య రెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు సత్తా చాటాలి

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 14, (మనసాక్షి గొంతుక):**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలిలకు పద్మశాలీలు సత్తా చాటాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో నియోజకవర్గ పద్మశాల సంఘం ఇఅంచార్జీ గజ్జెల దామోదర్ అద్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ జనాభా ప్రకారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలిలకు అత్యధిక సీట్లు కేటాయించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సుపరిచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. పద్మశాలి కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్లకు పద్మశాలి సంఘం ఎల్లవేళలా మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ఇంచార్జీ చింతకింది కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు మాజీ ఎంపీపీ వేముల బాలరాజ్, సంఘం నేతలు పేరాల నాగభూషణం, కరిమికొండ వెంకటేశ్వర్లు, గుండా మధు, చింతకింది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు పలక బలపం పంపిణీ

**మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ ప్రతినిధి:** భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా మహమ్మదాబాద్ మండలం అంగన్వాడి సెంటర్ నం.2లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శాంతిరంగ్య చిన్నారులకు పలక%-%బలపం పంపిణీ చేశారు. శాంతిరంగ్య మాట్లాడుతూ నెహ్రూ గారు ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనిక నాయకుడని, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర అపూర్వమని, దేశాభివృద్ధికి దశ దిశలు చూపిన మహనీయుడని పేర్కొన్నారు. బాలల దినోత్సవం ఆయన పిల్లలపై చూపిన ప్రేమకు ప్రతీకగా గుర్తు చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ప్రియాంక, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రహీం, మాజీ ఎంపీటీసీ అక్బర్, వేణుగౌడ్, నర్సింలు, రవి నాయక్, వెంకటయ్య, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు..... అభివృద్ధికి మలుపు



**తిరుమలాయపాలెం నవంబర్ 14 //మన సాక్షి గొంతుక న్యూస్//**జూబ్లిహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న నమ్మకం మరోసారి స్పష్టమైందని తిరుమలాయపాలెం మండల యువ కాంగ్రెస్ నాయకులు షేక్.నజీర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని, ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతము అన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహానికి విరాళం అందజేసిన కళ్లెం రమేష్



**బచ్చన్నపేట నవంబర్ 14మన సాక్షి గొంతుక ప్రతినిధి/** బచ్చన్నపేట మండలంలోని చిన్నరంచర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటువంటి వట్టి చాకిరీ విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన వీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులకు కళ్లెం రమేష్ 5016 ఐదు వేల పాదహారు రూపాయలు విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కామీడీ రాజు, పెన్నింటి బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, గ్రామ నాయకులు గ్రామ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి కరుణాకర్



**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా బచ్చన్నపేటమండలంలోని బండనాగరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి కరుణాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం తెలంగాణ ప్రజలలో చాలా ఆనందాన్ని నింపాయి ఈ గెలుపుకు కారణం ఆరు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీల అమలు, రానున్న రోజులలో ప్రజా పాలనలో ప్రజలందరకి మెరుగైన పాలన అందివ్వడంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుంటారని, తెలంగాణలో బి ఆర్ ఎస్ పై ప్రజలకు నమ్మకం కోల్పోయిందని అన్నారు.



## నవీన్ యాదవ్ గెలుపు బాలానగర్ లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 14 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపు పొందిన నవీన్ యాదవ్ మద్దతుగా బాలానగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులి శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో పటాకులు పేల్చుతూ స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ మహిళా సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ యూత్ నాయకులు మూడవత్ రాజు చాకలి అశోక్ ఆలవాల శివ కాట్రావత్ పూలియా కాట్రావత్ నారియా గోవింద్ నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఘన విజయం పై సంబరాలు

**వెంకటాపురం నవంబర్ 14 మన సాక్షి గొంతుక ప్రతినిధి:** ఎంపిక ములుగు జిల్లా వాజేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఘనవిజయంపై సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 24 వేల 7 11 ఓట్ల మెజార్టీతో ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రమ్ సీనియర్ నాయకులు దంతులూరు విశ్వనాథ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు పథకాలకు ఆకర్షితులై జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడం శుభ పరిణామన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వాజేడు సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి కాకర్లపూడి కళ్యాణ్ చెన్నం ఎల్లయ్య దాట్ల కాళీకృష్ణ చెన్నం రామ్మూర్తి గుద్దేటి వెంకటేశ్వర్లు సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 14, (మనసాక్షి గొంతుక)**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 198 మంది లబ్ధిదారులకు 1కోటి 05లక్షల 37వేల 250రూపాయల చెక్కులను పంపిణి చేశారు. భారత దేశ తొలి ప్రధాని, భారత రత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూబ్లీహిల్స్ తీర్పును స్ఫూర్తిగా తీసుకోని మరింత ఉత్సాహంగా పని చేయాలని అన్నారు. డిసెంబర్ లోగా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చిన 1400కోట్ల అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని సూచించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మొదలుకొని ముఖ్యమంత్రి వరకు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబంలో వారి ఆస్తులెంతో వారికే తెలియదని ఏద్దేవా చేశారు. ప్రస్తుతం కల్వకుంట్ల కుటుంబంలో వాటాల కోసమే కవిత పార్టీ నుండి బయటకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేయడం కాదని, కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్ లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నేతలు భూర్ల శంకర్, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# దేశాభివృద్ధికి ఆద్యుడు జవహర్ లాల్ నెహ్రూ

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ…భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పరిపాలన దక్షత 78 సంవత్సరాలు గడిచినా నేటికీ మార్గదర్శకమేనని పవిత్ర రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్యం కోసం పరితపించిన ఆయన ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారనీ, నెహ్రూ భారత దేశ ఆధునిక రూపశిల్పిగా నిలిచారనీ  లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి సందర్భంగా చిన్నారులతో కలిసి జయంతి వేడుకలు జరుపుకోవడం విశేషం ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్  మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నెహ్రూ భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి నాడుఎంతో జాగ్రత్తతో వేసిన అడుగులే ఇప్పుడు దేశానికి బాటలుగా మారాయన్నారు. దూరదృష్టితో ఆర్థికంగా, సామాజికంగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలకు చెందిన ఫలితాలను ఇప్పుడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ తో పాటు టీచర్స్ విద్యార్థులు  తదితరులు పాల్గొన్నారు..

# సిఎస్ఐ ట్రస్ట్ భూముల ఆక్రమణదారుల పై అలుపెరగని పోరాటం తప్పదు



**తిరుమలాయపాలెం  నవంబర్ 14 //మన సాక్షి గొంతుక న్యూస్//డోర్నకల్** బిషప్ పరిధిలో ఉన్న మాదిరిపురం ట్రస్ట్ భూములను కొందరు ఆక్రమణదారులు ఆక్రమించుకోవడం అన్యాయమని సిఎస్ఐ ట్రస్ట్ భూములు ట్రస్ట్ కే చెందాలని  ఆ ట్రస్టు ద్వారా ఎంతోమంది నిరుపేదలు దేవుని నమ్ముకొని తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించేందుకు పాటుపడుతుంటే ఆక్రమణదారులు భూములను ఆక్రమిస్తే సహించేది లేదని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సభ్యులు ఆవునూరి మధు అన్నారు. మహ్మ దా పురం గ్రామపంచాయతీ పరిధిలోనిఆరు ఎకరాల  రెండు కుంటల వ్యవసాయ భూమిని ప్లాట్లుగా చిత్రీకరించి నాలా ధ్రువపత్రాలు సృష్టించి డోర్నకల్ బిషప్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఫోర్జరీ చేసి కూసుమంచి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జతపరిచి అధికారులను తప్పుదోవ పట్టించి అట్టి భూములు 50 ప్లాట్లను చిత్రీకరించి విక్రయించేందుకు మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందిన  కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నాడని సీఎస్ఐ ట్రస్ట్ సంఘ కాపరులు అదే స్థలంలో నిరాహార దీక్షకు దిగగా సమాచారాన్ని అందుకున్న న్యూ డెమోక్రసీ మండల కమిటీ రాష్ట్ర కమిటీకి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి వారికి సంఘీభావం తెలిపి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా సన్నిధిత ఆక్రమణదారులు ఆ భూముల్ని విడిచి ట్రస్ట్ కు అప్పగిస్తే మొదటి క్షమాపణగా వదులుతామని లేనియెడల భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారికి భరోసా ఇచ్చినట్లు ట్రస్ట్ సంఘ కాపరులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎం యల్ జిల్లా కార్యదర్శి  మందుల రాజేంద్రప్రసాద్  మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ గొర్రెపాటి వీరస్వామి సి ఎస్ ఐ ఫాస్టేట్ సెక్రటరీ దార వెంకటరత్నం బెస్త సంజీవరావు ఇర్రి కళ్యాణ్  బెల్లం కిషోర్ బెస్త సంజీవరావు దాసరి శ్రీనివాస్ దామల్ల దావీదు పప్పుల మల్లేశం జనక రమేష్  కొండ ఉపేందర్   పట్ల నాగమణి పట్ల మణెమ్మ ఎం మరియమ్మ జనక రమ్య గండమల్ల లక్ష్మి  పట్ల అరుణ పట్ల హరిత బల్లెం సారిక పి.స్వాతి దివ్యవాణి తదితరులు పాల్గొన్నారు




# రేవతి హై స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ విజయ శేఖర్, ఇంచార్జ్ అర్చన, జోష్ణశ్రీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రేవంతన్న పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీ తో గెలుపొందడం పట్ల గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్  చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల జిల్లా నవంబర్ 14మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ ల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. మంత్రి తో అదనపు కలెక్టర్ రెవిన్యూ బి ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు మౌళిక వసతులు కల్పించాలి.హమాలీల కొరత లేకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజువారిగా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలనీ సూచించారు.48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ నగదు అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు ఆధార్, పాసుబుక్ కాపీలను ఇచ్చి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిర్ణిత నిబంధనల మేరకు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.అధికారులు ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ ఇంచార్జి లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం మండలం లోని సిరికొండ గ్రామంలోని రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి ఎస్ లత.డాక్యుమెంట్స్, రిజిస్ట్రేషన్స్, బ్యాంక్ గ్యారంటీ లు త్వరగా ఇవ్వాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను వెంట వెంటనే ప్రభుత్వం నిబంధనల మేరకు అన్ లోడింగ్ చేసుకోవాలని సూచించారు.ఈ తనిఖీ లో డి ఎస్ వో జితేందర్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**మన సాక్షి గొంతుక/ మల్యాల నేరెళ్ళ శ్రీనివాస్** మల్యాల మండలం ముత్యంపేట బ్లాక్  గల అంగన్వాడి సెంటర్లో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ మాట్లాడుతూ  ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన భారతదేశంలో బాలల దినోత్సవాన్ని(చిల్డ్రన్స్ డే 2025) జరుపుకుంటామన్నారు. పిల్లల మనస్తత్వాన్ని గౌరవిస్తూ.. పిల్లల హక్కులైన విద్య, శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది బాలల దినోత్సవం  శుక్రవారం రోజున వచ్చింది. ఈ స్పెషల్ డే స్వతంత్ర భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని సూచిస్తుంది. 'చాచా నెహ్రూ' పిల్లల పట్ల చూపించిన అభిమానం, ఆదరణకు గుర్తుగా.. బాలల విద్య, శ్రేయస్సుకోసం దీనిని జరుపుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు తాళ్ల శోభారాణి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు కిషోర్,సిబ్బంది పాల్గొన్నారు..

# దమ్మాయిగూడెం లో కాంగ్రెస్ విజయోత్సవాలు

**తిరుమలాయపాలెం నవంబర్ 14 //మన సాక్షి గొంతుక న్యూస్//**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో  జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ అధ్వర్యంలో జరిగిన సంబరాల్లో మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నాగేష్  యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ కిసాన్ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు పోట్ల కిరణ్ ఎస్ డి ఇమామ్ చీకటి శ్రీను ఆశీర్వాదం  నీలమర్రి నాగేందర్ సైదా ఉండేటి ఉపేందర్ షేక్ నాగుల్ పల్లి ఉపేందర్ షేక్ నాగుల మీరా  పాల్గొన్నారు.. అనంతరం బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.